తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జనవరి 18, 2026 | సంపుటి-2 సంచిక-29 పేజీలు-12
The Largest Readers Local Digital Daily

# ఆరు గ్యారెంటీల కార్డు బాకీ కార్డ్

- నిధులు మంజూరులో జాప్యం
- మున్సిపాలిటీకి రెండు కోట్ల 75 లక్షల నిధులు మంజూరు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్ జనవరి 17 (సిరి న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ కార్డు కాంగ్రెస్ బాకీ కార్డ్ అంటూ కరపత్రాలతో మున్సిపల్ ఎన్నికలలో ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని రెండవ రోజు శనివారం పట్టణంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రచారం చేశారు.

2




# ఉత్కంఠకు తెర

## 'పుర పోరుకుస రిజర్వేషన్లు ఖరారు

- మెదక్-బీసీ,రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ లకు జనరల్ మహిళా
- ఆయా కలెక్టరేట్ కార్యాలయాల్లో అదనపు కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో రిజర్వేషన్లు వెల్లడి
- లాటరీ ద్వారా ఖరారు చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- హాజరైన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు

**మెదక్ జిల్లాలో మహిళలే చైర్మన్లు**

ఎంతో కాలంగా ఆశావాహులు ఎదురు చూస్తున్న మున్సిపల్ ఛైర్మెన్, వార్డుల రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఉమ్మడి మెదక్ లోని మున్సిపాలిటీల పరిధిలోని వార్డులకు, మున్సిపల్ ఛైర్మెన్ స్థానానికి రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఈ మేరకు ఛైర్మెన్ రిజర్వేషన్ రాష్ట్ర స్థాయిలోనే ప్రకటించగా వార్డుల వారీగా కౌన్సిలర్ స్థానాల రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఆయా జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్ కలిసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియను నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ.. మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి వెల్లడించారు.

- మెదక్, సంగారెడ్డి, సిరి న్యూస్

3,4,5 పేజీల్లో



## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్సీలకు అన్యాయం

అదనపు కలెకర్‌కు దళిత సంఘాల నాయకుల ఫిర్యాదు

## గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజీబిజీ

- మున్సిపల్ చైర్మన్ పీఠం బిసి జనరల్
- రిజర్వేషన్ ఖరారుతో కంగుతిన్న నాయకులు
- ఆనందంలో మరికొందరు




# ఏడుపాయల జాతరకు ఏర్పాట్లు

- మాఘ అమావాస్యకు భారీ బందోబస్తు
- జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఏడుపాయల జాతరకు పటిష్ట పోలీసు నిఘా
- బ్రీఫింగ్‌లో సిబ్బందికి కీలక సూచనలు చేసిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్, జనవరి 17(సిరిన్యూస్): మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల వనదుర్గమ్మ వద్ద స్నానలను ఆచరించే భక్తుల దృశ్య మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ తెలిపారు. జాతర బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, భక్తులకు అసౌకర్యాలు కలగకుండా భద్రతా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

6





# జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ

6







# ఆరు గ్యారెంటీల కార్డు బాకీ కార్డ్

- నిధులు మంజూరులో జాప్యం
- మున్సిపాలిటీకి రెండు కోట్ల 75 లక్షల నిధులు మంజూరు
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ జనవరి 17 (సిరి న్యూస్)** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలను చైతన్యం చేయాలనే ఉద్దేశంతో రెండు సంవత్సరాలు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను మర్చిపోయిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ కార్డు కాంగ్రెస్ బాకీ కార్డ్ అంటూ కరపత్రాలతో మున్సిపల్ ఎన్నికలలో ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని రెండవ రోజు శనివారం పట్టణంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రచారం చేశారు ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో పేదవారి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వంలో 500 డబుల్ బెడ్ రూమ్ లను మంజూరు చేసింది 252 ఇల్లు పూర్తి చేస్తాం మరో 248 ఇండ్లు తుది దశలో ఉన్నాయి లబ్దిదారులకు పంపిణీ చేయాలని అన్నారు మున్సిపల్ పరిధిలో రెండు కోట్ల 70 లక్షల నిధులు మంజూరు అయినవని కోమటి కుంట సుందరీకరణ విగ్రహాల ఏర్పాటు చిల్డ్రన్ పార్క్, పోస్ట్ ఆఫీస్ కాలనీ ఎస్సీ కాలనీ సి సి రోడ్లు హను మంతరావు రోడ్డు పనులు జరుగుతాయని టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన ఎక్సైజ్ , ఎమ్మార్వో , నిర్మాణాలు మున్సిపల్ కార్యాలయాలు వెజ్ నాన్ వెజ్ మార్కెట్ అభివృద్ధి నిధులు మంజూరు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, బిక్షపతి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి

**సిద్దిపేట, సిరి న్యూస్:** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మరియు చెర్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఉదయం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడీఓసీ), సిద్దిపేటలోని మినీ కాన్ఫరెన్స్ హాల్జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి అధ్యక్షతన జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి మున్సిపాలిటీలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్ లను డ్రా పద్ధతిలో ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# తెల్లాపూర్ లో హైడ్రా కమీషనర్ రంగనాథ్ పర్యటన

**రామచంద్రాపురం, సిరి న్యూస్ :** తెల్లాపూర్ డివిజన్ లో హైడ్రా కమీషనర్ రంగనాథ్ శనివారం పర్యటించారు. మేళ్ల చెరువు ఆక్రమణ, అలుగు సర్ ఫ్లస్ ఛానల్ పై నిర్మాణాల విషయంలో హైడ్రాకు వచ్చిన ఫిర్యాధుల నేపథ్యంలో ఆయన క్షేత్ర స్థాయి పరిశీలను చేశారు. తెల్లాపూర్ మేళ్ల చెరువు అలుగు కాల్వపై ఓ భారీ నిర్మాణ సంస్థ రోడ్డును నిర్మించగా గ్రామస్తులు హైడ్రాను ఆశ్రయించారు. ఈ సందర్భంగా రంగనాథ్ నిర్మాణ సంస్థను హెచ్చరిస్తూ పలు సూచనలు చేశారు. తక్షణమే కల్వర్టు డిజైన్ మార్చాలని, ప్రస్తుత కల్వర్టు నిర్మాణం వల్ల ఆరు ఫీట్ల కాల్వ మూసుకు పోతుందని, నాలా లోపలు వేసిన రెండు ఫిల్లర్లను తొలగించి ఒకే బీమ్‌తో కల్వర్టుపై స్లాబ్ నిర్మాణం చేసుకోవాలని చెప్పారు. డిజైన్ మార్చి కల్వర్టును సరి చేయకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామానికి ముప్పు కలిగే నిర్మాణాలు చేయరాదని అన్నారు. అనంతరం మేళ్ల చెరువు పరివాహాక ప్రాంతంలో మట్టి పోసి చదును చేశారనే గ్రామస్తుల ఫిర్యాదుతో రంగనాథ్ అక్కడ పరిశీలించారు. ఎన్ఓసీ ఉందని చెప్పిన భూ యజమానిపై హైడ్రా కమీషనర్ సీరియస్ అయ్యారు. సంబంధించిన పేపర్లను అధికారులను అందించాలని నిబంధనల ప్రకారం లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఉత్కంఠకు తెర

- 'పుర పోరుకుస రిజర్వేషన్లు ఖరారు
- మెదక్ జిల్లాలో మహిళలే చైర్మన్లు
- మెదక్-బీసీ,రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ లకు జనరల్ మహిళా
- కలెక్టరేట్ కార్యాలయాల్లో అదనపు కలెక్టర్లు, కలెక్టర్ల సమక్షంలో రిజర్వేషన్లు వెల్లడి
- లాటరీ ద్వారా ఖరారు చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- హాజరైన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు



**మెదక్ జనవరి,17(సిరిన్యూస్) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ...మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో...రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని మెదక్ మున్సిపాలిటీలోని 32 వార్డులు, నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15 వార్డు ల తూప్రాన్ మున్సిపాలిటీలో 16 వార్డులకు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు రిజర్వేషన్ ఖరారులో భాగంగా మున్సిపాలిటీలకు సంబందించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం ఎస్సి,ఎస్టీ లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను...జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేసారు . ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్ , ప్రత్యేక అధికారి సంధ్య,ఆర్డీవోలు , మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## రిజర్వేషను ఖరారు

**నర్సాపూర్ జనవరి 18 )సిరి న్యూస్)** మున్సిపల్ ఎన్నికలలో సందర్భంలో శనివారం రిజర్వేషన్లు ఖరారు అవడంతో పట్టణంలో ఎన్నికల వాతావరణ మొదలైంది ఇప్పటినుండే ప్రధాన పార్టీలు అభ్యర్థుల వేటలో ఉన్నారు.నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ తో పాటు వార్డుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మున్సిపల్ చైర్మన్గా అన్ రిజర్వ్ జనరల్ ఉమెన్ గా మున్సిపల్ పరిధిలో మొత్తం 15 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.

1వ వార్డు ఎస్సీ మహిళ
2వ వార్డు ఆన్ రిజర్వ్ జనరల్,
3వ వార్డు బీసీ మహిళ,
4వ వార్డు ఆన్ రిజర్వుడ్ మహిళ,
5వ వార్డ్ ఆన్ రిజర్వుడ్ మహిళ,
6వ వార్డు బీసీ జనరల్,
7వ వార్డు ఆన్ రిజర్వుడ్ జనరల్,
8వ వార్డు బీసీ జనరల్,
9వ వార్డు ఆన్ రిజర్వుడ్ జనరల్,
10వ వార్డు ఎస్టీ జనరల్,
11వ వార్డు ఎస్సీ జనరల్,
12వ వార్డు బీసీ మహిళ,
13వ వార్డు ఆన్ రిజర్వుడ్ జనరల్
14వ వార్డు ఆన్ రిజర్వుడ్ ఉమెన్,
15వ వార్డ్ ఆన్ రిజర్వుడ్ <
ఉమెన్ గా రిజర్వేషన్లు కలర్ అయ్యాయి.

## మెదక్ మున్సిపల్ వార్డు వారిగా రిజర్వేషన్లు

**మెదక్, జనవరి 17(సిరిన్యూస్)**

1.వ వార్డ్ : ఔరంగాబాద్
రిజర్వేషన్ : ఎస్సీ మహిళా 2.వ వార్డ్ : అవుసులపల్లిఎస్టీ జనరల్
3.వ వార్డ్ : అవుసులపల్లి
రిజర్వేషన్ : జనరల్ మహిళా
4.వ వార్డ్ : హౌసింగ్ బోర్డ్,ఆర్టీసీ కాలనీ రిజర్వేషన్ : జనరల్ మహిళా
5.వ వార్డ్ :ఇందిరా కాలనీ మరియు మిలిటరీ కాలనీ : జనరల్
6.వ వార్డ్ : జమ్మికుంట, మరియు ఇంద్ర కాలనీ : జనరల్
7.వ వార్డ్ : రాంనగర్, కోవతిస్లం
రిజర్వేషన్ : బీసీ మహిళా
8.వ వార్డ్ : రాంనగర్ కాలనీ రిజర్వేషన్ : బీసీ మహిళా
9.వ వార్డ్ : వాసవి నగర్, ఆజంపుర కాలనీ
రిజర్వేషన్ : జనరల్
10.వ వార్డ్ : నర్సీకేడు
రిజర్వేషన్ : జెనరల్ మహిళ
11.వ వార్డ్ : సాయి నగర్, వెంకట్రావునగర్ కాలనీ, బాబా కాలనీ రిజర్వేషన్ : బీసీ మహిళ
12.వ వార్డ్ : రషీద్ కాలనీ,పిల్లి కోటల్
రిజర్వేషన్ : బీసీ మహిళ
13.వ వార్డ్ : వడ్డెర కాలనీ, మార్కెట్ యార్డ్ ఏరియా
రిజర్వేషన్ : ఎస్సీ మహిళా
14.వ వార్డ్ :నవపేట్
రిజర్వేషన్ : జనరల్ మహిళా
15.వ వార్డ్ : గోడ్లల గడ్డ, కట్టకింద కాలిని మరియు పిట్లంబేస్
రిజర్వేషన్ : బీసీ జనరల్
16.వ వార్డ్ : దాయర,చమన్, సంజీవయ్య కాలనీ
రిజర్వేషన్ : బీసీ జనరల్
17.వ వార్డ్ : సుభాష్ కాలనీ, రిక్షా కాలనీ మరియు దాయర
రిజర్వేషన్ : జనరల్ మహిళా
18.వ వార్డ్ :గాంధీనగర్
రిజర్వేషన్ : ఎస్సీ జనరల్
19.వ వార్డ్ : ఫతే నగర్,చమన్, మిషన్ కాంపౌండ్
రిజర్వేషన్ : జనరల్
20.వవార్డ్ : ఫతేనగర్ మాలగడ్డ
రిజర్వేషన్ : బీసీ జనరల్
21.వ వార్డ్ : ఫతెనగర్,చమన్,
రిజర్వేషన్ : బీసీ మహిళ
22.వ వార్డ్ : చింత బొంద, చమన్ ఏరియాలు
రిజర్వేషన్ : జనరల్
23.వ వార్డ్ : చమన్ మరియు పిట్లంబేస్
రిజర్వేషన్ : జనరల్ మహిళ
24.వ వార్డ్ : బ్రాహ్మణ విధి మరియు చమన్, జెఎన్ రోడ్డు
రిజర్వేషన్ : బీసీ జనరల్
25.వ వార్డ్ : పిల్లిదిడ్డి మరియు బ్రాహ్మణ వీధి
రిజర్వేషన్ : బీసీ జనరల్
26.వ వార్డ్ : ఆజంపుర,శాంతి నగర్
రిజర్వేషన్ : ఎస్సీ జనరల్
27.వ వార్డ్ : గోల్కొండ ఏరియా
రిజర్వేషన్ : జనరల్ మహిళా
28.వ వార్డ్ : కోలీగడ్డ
రిజర్వేషన్ : జనరల్ మహిళా
29.వ వార్డ్ : అరబ్ గల్లి, మార్కెట్ మరియు కుమ్మరిగడ్డ
రిజర్వేషన్ : బీసీ జనరల్
30.వ వార్డ్ : పెద్ద బజార్ కుమ్మరి గడ్డ, పుచ్చగడ్డ,నవపేట్
రిజర్వేషన్ : జనరల్
31.వ వార్డ్ : పిట్లంబేస్
పెద్దబజార్,బారహిమామ్
రిజర్వేషన్ : జనరల్
32.వ వార్డ్ : పిట్లంబేస్ ఏరియా
రిజర్వేషన్ : జనరల్ మహిళ గా ఖరారు చేయడం జరిగింది.




## రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఓసి మహిళ






**రామాయంపేట, (సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనీవారం నాడు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ లు ఖరారు కావడంతో పోటీలో ఉండబోయే అభ్యర్థుల్లో ఆశలు చిగురుస్తున్నాయి. రామాయంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఓసి మహిళకు దక్కడంతో ఇక్కడ పోటీ గట్టిగా ఉండే అవకాశాలు ఉన్నాయి.. రామయంపేట మున్సిపాలిటీకి సంబంధించి 12 వార్డులు వార్డులు ఉన్నాయి.. ఒకటో వార్డు జనరల్ మహిళ, రెండవ వార్డ్ ఎస్సీ జనరల్, మూడో వార్డు ఎస్టి జనరల్, నాలుగో వార్డ్ ఎస్సీ మహిళ, ఐదో వార్డ్ జనరల్ మహిళ, ఆరవ వార్డ్ జనరల్, ఏడవ వార్డు జనరల్, ఎనిమిదవ వార్డు బీసీ జనరల్, 9వ వార్డు బీసీ జనరల్, పదో వార్డు జనరల్ మహిళ, 11వ వార్డు జనరల్ మహిళ, 12వ వార్డు బిసి మహిళకు కేటాయించారు.. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చౌదరి సుప్రభాత రావు, అదే పార్టీకి చెందిన గజవాడ నాగరాజులు చైన్ పర్సన్ కు పోటీలో ఉండగా వారికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడం గమనించదగ్గ విషయం.. దీంతో సుప్రభాత రావు ఆయన కుమార్తె విద్యావంతురాలు చౌదరి చరిత ను 5వ వార్డు (రెడ్డి కాలనీ)నుండి రంగంలోకి దించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజుకు రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఆయన భార్య గజవాడ లావణ్య ను రంగంలోకి దించుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.. గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న మరో కాంగ్రెస్ నేత దేమే యాదగిరి కూడా అతని కుమార్తె విద్యావంతురాలు దేమే అఖిలను రంగంలోకి దించుతున్నట్లు తెలిసింది. అలాగే రామాయంపేట టిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్టి యాదిగిరి కూడా తన భార్య అయిన రామాయంపేట మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు పుట్టి విజయలక్ష్మి నీ పోటీలో ఉంచడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.. మొత్తానికి రామాయంపేట మున్సిపల్ చైర్మన్ ఓసి మహిళకు దక్కడంతో ఇక్కడ పోటీ రసవత్తరంగా తయారైంది..

# సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

**సంగారెడ్డి, జనవరి 17 (సిరిన్యూస్)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్ జోగిపేట్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్ , జిన్నారం , కోహిర్, నారాయణ ఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గ దర్శ కాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, గడ్డ పోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు , ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు, సదాశివ పేట మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు, జహీరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 37 వార్డు స్థానాల కోసం ఎస్.సి, ఎస్సీ(మహిళా), ఎస్.టీ, ఎస్టీ(మహిళా), బి.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వుడు, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు.



సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1 వార్డు కేటాయించబడగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు ఖరారయ్యాయని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. అదే విధంగా బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు జనరల్ కేటగిరీకి 8 , అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు.

జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 9, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

సదాశివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 5 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

జిన్నారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

కోహిర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒకటి, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 5, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి మూడు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.

ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వుడ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జెడ్పి సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు మున్సిపల్ లో...

**పటాన్ చెరు, జనవరి 17, (సిరి న్యూస్):** పటాన్ చెరు పరిధిలోని రెండు మున్సిపాలిటీలకు మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. రెండు మున్సిపాలిటీలలో చైర్మన్లుగా మహిళల కే అవకాశం దక్కనుంది. ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సీటు జనరల్ మహిళకు, ఇంద్రేశం చైర్మన్ సీటు ఎస్సీ మహిళకు కేటాయించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 26 వార్డులకు గాను 6 స్థానాలు జనరల్, 7 స్థానాలు జనరల్ మహిళ, 4 స్థానాలలో బీసీ జనరల్, 4 స్థానాలలో బీసీ మహిళ, రెండు స్థానాలు ఎస్సీ జనరల్, రెండు స్థానాలు ఎస్సీ మహిళ, ఒక స్థానం ఎస్టీ జనరల్ లకు రిజర్వు అయ్యాయి.

### ఇంద్రేశం లో....

ఇదిలా ఉండగా ఉండగా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో 18 వార్డులకు గాను మూడు స్థానాలు జనరల్, ఆరు స్థానాలు జనరల్ మహిళ, రెండు స్థానాలలో బీసీ జనరల్, ఒక స్థానంలో బీసీ మహిళ, మూడు స్థానాలు ఎస్సీ జనరల్, రెండు స్థానాలు ఎస్సీ మహిళ, ఒక స్థానం ఎస్టీ జనరల్ కేటాయిస్తూ రిజర్వేషన్లు వెలువడ్డాయి. జిల్లాలో నూతనంగా ఏర్పడి ప్రతి ఒకరూ ప్రతిష్టాత్మకంగా చూస్తున్నా రెండు మున్సిపాలిటీలు మహిళలకు ఖరారు అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు సహకరించక పోవడంతో చైర్మన్ సీట్ల పై ఆశ పెట్టుకున్న కొందరు ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. మరి కొందరు చైర్మన్ పీఠమే లక్ష్యంగా తమ సతీమణులను, కూతుర్లను, కోడళ్లను రంగంలోకి దింపి చైర్మన్ పదవి దక్కించు కునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఏదేమైనా నగరానికి అనుకొని ఉన్న ఈ రెండు మున్సిపాలిటీలలో ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా హోరాహోరీగా జరగనున్నాయి.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్సీలకు అన్యాయం

### అదనపు కలెకర్‌కు దళిత సంఘాల నాయకుల ఫిర్యాదు

**పటాన్ చెరు, జనవరి 17, (సిరి న్యూస్):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో 11 వార్డులకు గాను ఎస్సీ (SC) రిజర్వేషన్లు ఒక్కటి కూడా కేటాయించక పోవడంపై దళిత సామాజిక వర్గ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు ని కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు డప్పు అరవింద్ మాట్లాడుతూ.. ఇస్నాపూర్ గ్రామంలో ఎస్సీ జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, వార్డుల విభజన రిజర్వేషన్ల ప్రక్రియలో తమ సామాజిక వర్గానికి మొండిచేయి చూపడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన దళితులకు రావాల్సిన రిజర్వేషన్లు దక్కకపోవడం వల్ల రాజకీయంగా ఎస్సీలు వెనుకబడే ప్రమాదం ఉందని



వారు పేర్కొన్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్సీ జనాభాకు అనుగుణంగా వార్డు రిజర్వేషన్ల ను పునఃసమీక్షించాలన్నారు. రిజర్వేషన్ల ఖరారులో పారదర్శకత పాటించాలి. అర్హత ఉన్న వార్డులను ఎస్సీలకు కేటాయించి ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయం చేయాలి.ఈ కార్యక్రమంలో దళిత సామాజిక వర్గ ప్రతినిధులు స్థానిక నాయకులు యాదగిరి రాజు, కృష్ణ, రామ్ చందర్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్, ఈ విషయాన్ని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజీబిజీ

- మున్సిపల్ చైర్మన్ పీఠం బిసి జనరల్
- రిజర్వేషన్ ఖరారుతో కంగుతిన్న నాయకులు
- ఆనందంలో మరికొందరు






**గుమ్మడిదల, జనవరి 17 (సిరి న్యూస్ ):** మున్సిపాలిటీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రిజర్వేషన్ ప్రక్రియ ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూస్తున్న పోటీదారులకు రిజర్వేషన్లు వెలువడటంతో ఉత్కంఠతకు తెరదిగింది. మొదటిసారిగా జరిగే గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో పోటీ చేసే అభ్యర్థులు ఎవరిని నిలబెట్టాలి అనే ప్రక్రియను కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు సిద్ధం చేసుకుంటున్నారు. గత నెల రోజులుగా రిజర్వేషన్ ప్రక్రియ ఈ విధంగా వస్తుందోనని దానికి అనుగుణంగా కార్యకర్తలను నిలబెట్టాలని ఆలోచనతో కొన్ని పార్టీల సిద్ధం చేసుకున్నారు. ఓసి వస్తే నేను బీసీ వస్తే నువ్వు అంటూ ముందుగానే ఒప్పందాలను కుదిరించుకున్న సందర్భాలు ఉన్నాయి.

### గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ గా బీసీ జనరల్

మొదటిసారి మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీ జనరల్ ఖరారు అయింది. గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ గా బిసి అభ్యర్థి పదవి పొందబోతున్నారు. దీంతో ఓసి జనరల్ గా వస్తుందని ఆశించిన అభ్యర్థులు ఆశలు నిరాశలుగా మారాయి. బిసి అభ్యర్థికి మున్సిపల్ చైర్మన్ పదవి ఖరారు కావడంతో పోటీ చేయాలని ఆశించిన అభ్యర్థులలో ఆనందం వెల్లివిరిసిపోయింది.

### మున్సిపాలిటీ వార్డ్ రిజర్వేషన్లు ఖరార్

గుమ్మడిదల మున్సిపాలిటీ వార్డు రిజర్వేషన్లు ఈ విధంగా ఉన్నాయి. మొత్తం మున్సిపాలిటీ లో 22 వార్డులుగా విభజించారు. అందులో ఎస్టీ జనరల్ 7 వార్డు , ఎస్సీ మహిళా 19వ వార్డు, ఎస్సీ జనరల్ 21 వార్డు, బీసీ మహిళ 20,22,10,12 వార్డులు, బిసి జనరల్ 5,11,14,17 ఓసి మహిళ 9,15,2,4,1,6, ఓసి జనరల్ 3,8,13,16,18 వార్డులను ఖరారు చేస్తూ ప్రకటించడం జరిగింది.

### ఆశపడి భంగపడిన నాయకులు

గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికలలో రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశించిన నాయకులకు ఆశాభంగం మిగిలింది. 22 మున్సిపాలిటీ వార్డులగాను పోటీ చేసి నిలబడాలనుకుని నాయకులకు వార్డు రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో కంగుతిన్నారు. ఓసీలలో చైర్మన్ పీఠం ఆశించిన నాయకులకు అవకాశం లేకుండా పోయింది. చైర్మన్ రేసులో లేమనుకున్న వారికి అవకాశాలు దక్కుతున్నాయి. ఈ రిజర్వేషన్ల ప్రక్రియ వల్ల అనుకున్నదొకటి అయినది ఒక్కటి అన్న తీరులో రిజర్వేషన్లు తారుమారు కావడంతో ఆశపడ్డ నాయకులకు నిరాశ మిగిలింది.

---




# జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ

### జనరల్ కు రిజర్వు అయింది.

**జహీరాబాద్ జనవరి 17 ( సిరి న్యూస్)** జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ కు రిజర్వు అయింది. దీంతో ఆ వర్గం నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మున్సిపాలిటీ లోని 37వార్డుల్లో వార్డు నెం. 11, 12, 15, 17, 25, 28, 36 వార్డులు బీసీ జన్రల్ కు రరిజర్వు చేయడంతో చైర్మన్ పదవి దాదాపుగా ఈ వార్డు వాసులకే దక్కే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రిజర్వేషన్ ల కేటాయింపుతో కౌన్సిలర్ గా పోటీ చేయాలని భావించిన ఆశావహులు నిరాశకు గురయ్యారు. అదేవిధంగా పార్టీ తనకు బీఫామ్ ఇస్తుందో లేదో నాన్న అయోమయం మరికొందని ఆవరించింది. రిజర్వేషన్లు, బీ ఫారం అన్ని కలిసొస్తే అధికారపీఠం దకడం ఖాయం.

మున్సిపాలిటీలోని 37 వార్డుల రిజర్వేషన్లు

జహీరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన 37 వార్డులకు రిజర్వేషన్లను ప్రకటిస్తూ జాబితాను విడుదల చేశారు.

జాబితా ఈ క్రింది విధంగా ఉంది.

వార్డు 1: జనరల్
వార్డు 2: జనరల్ - మహిళ
వార్డు 3: - జనరల్
వార్డు 4: - జనరల్-మహిళ
వార్డు 5: జనరల్ -మహిళ
వార్డు 6: జనరల్-మహిళ
వార్డు 7: ఎస్టీ - జనరల్
వార్డు 8: ఎస్సీ - మహిళ
వార్డు 9: జనరల్
వార్డు 10: -జనరల్
వార్డు 11: బీసీ-జనరల్
వార్డు 12: బీసీ-జనరల్
వార్డు 13: జనరల్
వార్డు 14: జనరల్
వార్డు 15: బీసీ-జనరల్
వార్డు 16: జనరల్-మహిళ
వార్డు 17: బీసీ - జనరల్
వార్డు 18: జనరల్-మహిళ
వార్డు 19: ఎస్సీ-జనరల్
వార్డు 20: ఎస్సీ - మహిళ
వార్డు 21: బీసీ - మహిళ
వార్డు 22: - జనరల్
వార్డు 23: జనరల్-మహిళ
వార్డు 24: బీసీ - మహిళ
వార్డు 25: బీసీ-జనరల్
వార్డు 26: ఎస్సీ-జనరల్
వార్డు 27: జనరల్ - మహిళ
వార్డు 28: బీసీ - జనరల్
వార్డు 29: బీసీ - మహిళ
వార్డు 30: జనరల్ - మహిళ
వార్డు 31: జనరల్
వార్డు 32: జనరల్-మహిళ
వార్డు 33: బీసీ-మహిళ
వార్డు 34: బీసీ - మహిళ
వార్డు 35: బీసీ - మహిళ
వార్డు 36: బీసీ - జనరల్
వార్డు 37: - జనరల్ కు రిజర్వు చేశారు.

# అతివలకే అందలం

**(పటాన్ చెరు, సిరి న్యూస్)** ఉమ్మడి మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల వార్డు రిజర్వేషన్లు తెలంగాణ ప్రభుత్వం ఈ రోజు ఖరారు చేసింది. జిల్లాలో 20 మున్సిపాలిటీల్లో మొత్తం 446 వార్డులు ఉండగా, సామాజిక వర్గాలు, మహిళలకు కేటాయింపు 2011 జనాభా ఆధారంగా జరిగింది. వివరాలు మున్సిపాలిటీ వారీగా ఇలా ఉన్నాయి. జిల్లా మొత్తం కేటాయింపు ఉమ్మడి మెదక్ జిల్లాలో బిసి లకు 151, ఎస్ సీ లకు 61, ఎస్ టీ లకు 20 వార్డులు కేటాయించగా, 225 వార్డులు అన్ రిజర్వ్డ్ మహిళలకు మొత్తం 229 స్థానాలు (బిసీ మహిళలకు 72, ఎస్ సీ మహిళలకు 27, అన్ రిజర్వ్డ్ మహిళలకు 130) కేటాయించారు.



### మున్సిపాలిటీల వివరాలు

మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ (మొత్తం 75 వార్డులు): ఎస్ సీ-10, ఎస్ టీ -4, బి సి-23, అన్ రిజర్వ్డ్-38; మహిళలు: ఎస్ సీ -5, బీసీ-10, అన్ రిజర్వ్డ్-16. అందోలు-జోగిపేట (20 వార్డులు): ఎస్ సీ-3 (జనరల్-2, మహిళ-1), ఎస్టీ-1 (జనరల్), బీసీ-6 (జనరల్-3, మహిళ-3), జనరల్ మహిళ-6, జనరల్-4. సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీలు (11 మున్సిపాలిటీలు, 263 వార్డులు): ఎస్ టీ -11, ఎస్ సి-37, బి సీ.79, అన్ రిజర్వ్డ్-129; మహిళలు: ఎస్సీ-16, బి సీ 45, అన్ రిజర్వ్డ్-74 వార్డు స్థాయి వివరాలు మున్సిపాలిటీ అధికారులు లేదా రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు.





# జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ

**పటాన్ చెరు, జనవరి 17, (సిరి న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడ కేంద్రంగా ఈనెల 19 నుండి 23 వ తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల పటాన్ చెరు లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల పోటీలలో విజేతలుగా నిలిచి...గుడివాడలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు శనివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాక్ సూట్లు, షూస్, ప్రయాణపు ఖర్చులను సొంత నిధులతో అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్ చెరు నియోజక వర్గాన్ని కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పటాన్ చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగుర వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శివ కుమారి, రవి, మల్లికార్జున, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ ఇదిలా ఉండగా జనవరి 19 నుండి మైత్రి క్రికెట్ ట్రోఫీ కి సంబంధించి నఆహ్వాన పత్రికను జీ ఎం ఆర్ ఆవిష్కరించారు. జనవరి 19 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం కేంద్రంగా నిర్వహించ తలపెట్టిన మైత్రి క్రికెట్ ట్రోఫీ ఆహ్వాన పత్రికను శనివారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు.

# ఏడుపాయల జాతరకు ఏర్పాట్లు

- మాఘ అమావాస్యకు భారీ బందోబస్తు
- జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఏడుపాయల జాతరకు పటిష్ట పోలీసు నిఘా
- బ్రీఫింగ్‌లో సిబ్బందికి కీలక సూచనలు చేసిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్, జనవరి 17(సిరిన్యూస్) :** మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల వనదుర్గమ్మ వద్ద స్నానలను ఆచరించే భక్తుల దృశ్య మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ తెలిపారు.ఈ సందర్భంగా జాతర బందోబస్తు ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మాఘ అమావాస్య విధుల నిర్వహణపై నిర్వహించిన బ్రీఫింగ్‌లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ సిబ్బందికి కీలక సూచనలు చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించాలని, క్యూ లైన్లు, బారికేడ్ల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జాతర నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులపై సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి జాతర మొత్తం నిరంతర నిఘాలో ఉంచినట్లు వివరించారు. భక్తులు పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలిపి సహకరించాలని కోరారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, దొంగతనాలు, గొడవలు వంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతర బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి, జిల్లా ఎస్పీ గారి స్వీయ పర్యవేక్షణలో సుమారు 250 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే స్నానాలు చేయాలని, లోతట్టు ప్రాంతాలు లేదా ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. జాతర సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. భక్తులు పోలీసు సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం పూర్తి చేసుకొని సురక్షితంగా తిరిగి వెళ్లాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జర్జ్ ఎసైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










# సింగయార జాతరకు ఏర్పాట్లు పూర్తి చేయండి..

• మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, సిరి న్యూస్ :** సింగరాయ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం కోహెడ మండలంలో గల సింగరాయకొండపై గల సింగరాయ ప్రతాపరుద్ర లక్ష్మీనరసింహస్వామి జాతర ఈనెల 18వ తేదీన ఆదివారం నాడు వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రకృతి ప్రసాదించిన అందమైన కొండల మధ్య కొలువై భక్తుల కొంగుబంగారంగా పిలవబడే లక్ష్మీ నరసింహ స్వామిని ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్, హైదరాబాద్ జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, మహారాష్ట్ర నుండి లక్షలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు సౌకర్యం, భక్తులు స్వామివారిని ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలని అన్నారు. తూర్పు నుండి పడమరకు ప్రవహించే నదులలో మాఘమాస స్నానాలు చేయడం వల్ల కలిగే ఆధ్యాత్మిక ప్రయోజనాలతో పాటు అడవులు, కొండల నుండి ప్రవహించే మోయతుమ్మెద వాగులో ఔషధ గుణాలు గల నీటిలో స్నానం చేయడం మరియు ఆ నీటితో పండగ సందర్భంగా వండే ప్రత్యేకమైన శాఖాహార వంటకం చిక్కుడుకాయ, టమాట, వంకాయ కూరను భుజించడం వలన ఆరోగ్యకరమైన అనేక ప్రయోజనాలు కలుగుతాయని ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు తెలిపారు.



# ఈనెల 20 నుండి 22 వరకు సీఎం కప్ 2025 క్రీడలు

**మనోహరాబాద్, జనవరి 17. సిరి న్యూస్:** ఈనెల 20 నుండి 22 వరకు సీఎం కప్ 2025 క్రీడలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తామని ఎంపీడీవో రవీందర్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ వెంకటస్వామి, మనోహరాబాద్ క్లస్టర్ పీఈటి మంజుల, కాళ్లకల్ క్లస్టర్ పీఈటి మాలతి లతో ఎంపీడీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ క్రీడల పోటీలలో ప్రధానంగా కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్ పోటీలను నిర్వహిస్తామన్నారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ లో మనోహరాబాద్ క్లస్టర్ పరిధిలో ఉన్న మనోహరాబాద్, చెట్ల గౌరారం, దండుపల్లి, గౌతోజి గూడెం, కోనాయిపల్లి, లింగారెడ్డిపేట, పాలాట,



పరికి బండ, పోతారం, రామాయపల్లి, రంగాయిపల్లి, అగ్రహారం, కాలకల్ క్లస్టర్ పరిధిలో కాళ్లకల్తోపాటు జీడిపల్లి, కొండాపూర్, కూచారం, ముప్పిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులతో పాటు క్రీడాకారులైన యువతీ యువకులు తమ పేర్లను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని దరఖాస్తు కాపీని ఆయా గ్రామాలలో ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని ఎంపీడీవో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను మండల స్థాయి క్రీడల్లో ఎంపిక చేస్తామన్నారు.

# ఎంఐఎం పట్టణ అధ్యక్షులుగా ముహమ్మద్ ఫిరోజ్




**నర్సాపూర్ జనవరి 18( సిరి న్యూస్):** నర్సాపూర్ మున్సిపల్ ఎలక్షన్ సందర్భంగా శనివారం పట్టణం ఎంఐఎం కార్యకర్తల సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా కార్వన్ ఎమ్మెల్యే కౌసర్ మొహీనుద్దీన్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ జనరల్ బాడీ ఏర్పాటు చేసి మున్సిపల్ ఎన్నికలలో ఐదు వార్డులకు అభ్యర్థులను ప్రకటించడం జరిగిందని కుల మతాలకు అతీతంగా కార్యకర్తలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు అనంతరం మున్సిపల్ ఎన్నికలకు ఇంచార్జిగా,పట్టణ అధ్యక్షులుగా ముహమ్మద్ ఫేర్ గౌస్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ ఇష్రాత్ ఆలీ సోఫీ షాద్ అప్రోచ్, హైమద్ మొయాజుద్దీన్ ,సాజిద్ పాషా మొహమ్మద్ ఆస్కర్ , షేక్ అయాన్, సల్మాన్, మొహమ్మద్ ఫుర్ఖాన్ బాబు కురేసి మహమ్మద్ ఫెరోజ్, రహీం ఖురేషి రెహమాన్.. పాల్గొన్నారు.

# చాముండేశ్వరి మాత ఆలయం వద్ద భారీ బందోబస్తు



**చిలిపిచేడ్ జనవరి 17 సిరి న్యూస్:** చిలిపిచేడ్ మండల కేంద్రంలో చిట్కుల్ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున వెలసినటువంటి శ్రీ శ్రీ చాముండేశ్వరి మాత మాఘమాస సందర్భంగా చాముండేశ్వరి దేవాలయం వద్ద పనులను ఎస్సై నర్సింలు పరిశీలించారు. మంజీరా నది తీరంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నది లోతట్టు ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని పలు గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులు జాగ్రత్తగా ఉండాలని, నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.

# హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రాణానికి ముప్పు

- కానుకుంటలో అవగాహన సదస్సు

**గుమ్మడిదల, జనవరి 17 (సిరి న్యూస్):** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగినప్పుడు వాహనదారులు ప్రాణాలు కోల్పోవచ్చని గుమ్మడిదల ఎస్సై లక్ష్మి కాంత్ రెడ్డి వాహనదారులకు సూచించారు. శనివారం గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇప్ప పెంటారెడ్డి అధ్యక్షతన అలైవ్ అరైవ్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హెల్మెట్ పెట్టుకొని వాహనం నడిపితే ప్రమాదాన్ని కొంత మేరకు అరికట్టవచ్చని అన్నారు. మైనర్ విద్యార్థులు వాహనాలు నడప కుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడిపితే వాహనం నడిపే వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనం నడిపితే డ్రైవర్ కి లైసెన్ కూడా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి వాహనదారుడు తమ కుటుంబాన్ని పోషించుకునే బాధ్యత దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించకుండా క్రమశిక్షణతో వాహనాలను నడుపుకుంటూ గమ్యం చేరే విధంగా ప్రతి వాహనదారుడు ఉండాలని వాహనదారులకు సూచించారు. గ్రామ సర్పంచ్ పెంటారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి వాహనానికి ఇన్సూరెన్స్, డ్రైవింగ్



లైసెన్స్, రిజిస్ట్రేషన్ తో పాటు పొల్యూషన్ పేపర్లు తప్పనిసరిగా వాహనంలో ఉండవలసిన బాధ్యత తమదేనని సూచించారు. వాహనాన్ని నడిపేటప్పుడు తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని అప్పుడే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాషా వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ అవగాహన

**పటాన్ చెరు, జనవరి 17, (సిరి న్యూస్):** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పటాన్ చెరు ఆర్ టీ సీ బస్టాండ్ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ప్రాంతం నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలలో ఒకటిగా గుర్తించబడిందని ట్రాఫిక్ సీ ఐ లాలు నాయక్ అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, పాదచారులు ఈ ప్రాంతం గుండా ప్రయాణిస్తుంటారు. అధిక వాహన రద్దీ కారణంగా గత సంవత్సరం చాలా ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ కారణాల వల్ల పాదచారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు సూచనలు చేశారు. ఆర్ టీ సీ బస్టాండ్ వద్ద ప్రత్యేక బస్ బేలు ఏర్పాటు చేయాలన్నారు. పాదచారుల కోసం ఫుట్ పాత్‌లు, జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్




సిగ్నల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. సరిపడా వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. పీక్ అవర్స్‌లో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సూచనలు అమలు చేస్తే ఆర్ టీ సీ బస్టాండ్ పరిసర ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లాలు నాయక్, తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, హెచ్.సి. కిషోర్ పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారి పై దాడి




**పటాన్ చెరు, జనవరి 17,(సిరి న్యూస్):** మండల పరిధి లోని ఇస్నాపూర్ పట్టణంలో త్రిశూల్ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో గల ఖాళీ స్థలంలో జూదం ఆడుతున్న 9 మంది వ్యక్తులను పట్టుకున్నట్లు సీ ఐ వినాయక్ రెడ్డి తెలిపారు. వారి నుండి రూపాయలు 29,390 మొత్తం కార్డ్స్ స్వాధీనం చేసుకున్నామని వారిపై కేసు నమోదు చేశామని పటాన్‌చెరు ఇన్‌స్పెక్టర్ వినాయక రెడ్డి తెలిపారు. ఎస్ ఐ విద్యా చరణ్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల మున్సిపాలిటీలో మంచినీటికి కటకట

- మిషన్ భగీరథ నీరు బంద్
- ఆరు రోజులుగా సరఫరా గాని నీరు

**గుమ్మడిదల, జనవరి 17 (సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో మంచినీరు సరఫరా గాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా మిషిన్ భగీరథ మంచి నీరు గుమ్మడిదల మున్సిపాలిటీకి సరఫరా కాకపోవడం మూలాన నీరు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కేవలం గ్రామంలో ఉన్న బోర్ల ద్వారా నీటిని ట్యాం కులకు పంపడం మూలాన నీరు సరిపోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిత్యం మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం మూలాన మంచినీటి ట్యాంకు లకు అందించి గ్రామంలో నీటిని విడుదల చేసేవారు గత వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడం మూలాన నీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అదే బొంతపల్లి పారిశ్రామికవాడలో నీరు పూర్తిగా కలుషితం బారిన పడడంతో బోర్ల నుండి వచ్చే నీరు వాడుకోవడానికి తప్ప త్రాగడానికి వీలు లేని పరిస్థితి ఉంటుంది చాలామంది ఈ నీటిని త్రాగడానికి వినియోగించుకుంటున్నారు గత వారం రోజులుగా నీరు సరఫరా కాకపోవడంతో తాగడానికి మంచినీరు లేక ఫిల్టర్ వాటర్ వద్దనుండి కొనుగోలు చేసి తీసుకురావాల్సిన పరిస్థితి ఎదురవుతుందని గ్రామస్తులు తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బంది మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు తీసుకొని గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్

- అది తెలుసుకొని సంతోషం వ్యక్తం చేస్తున్న 6వ వార్డ్ ఓటర్లు



**అందోల్ జనవరి 17 (సిరిన్యూస్):** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ వస్తున్నారని ఓటర్లు తమ సంతోషాలు పట్టలేక ఇన్ని రోజులకు మా వార్డ్ అభివృద్ధి జరుగుతుందని తెలుసుకొని వారికి ప్రత్యేకంగా ఫోన్లు చేసి ధన్యవాదాలు అని ఓటర్లు తెలియజేశారు. అది విన్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ మీరు ఆశీర్వాదం ఇస్తే మీ ఇంటి బిడ్డనై మన వార్డ్ అభివృద్ధికై రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి ఆపద వచ్చిన మీ ముందుండి ప్రతి సమస్యకు తీర్చగలనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## గుమ్మడిదలలో కోతులను పట్టడం నిరంతర ప్రక్రియ

- సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల, జనవరి 17 (సిరి న్యూస్):** గుమ్మడిదల ప్రాంతంలో కోతుల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, కోతులను పట్టే కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం తాత్కాలికం కాదని, ప్రజలకు పూర్తిస్థాయి ఉపశమనం కలిగే వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో సుమారు 500 కోతులను విజయవంతంగా పట్టడం జరిగింది అని ఆయన తెలిపారు. కోతుల వల్ల పంట నష్టం, ఇళ్లలోకి చొరబాటు, చిన్నారులు మరియు వృద్ధులకు భయాందోళనలు ఏర్పడుతున్న నేపథ్యంలో సిజీఆర్ ట్రస్ట్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గుమ్మడిదల పరిధిలో లేదా పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా కోతులు కనిపిస్తే వెంటనే సిజీఆర్ ట్రస్ట్ క్యాంపు కార్యాలయంలో సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు.అందిన సమాచారం మేరకు తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుమ్మడిదల పట్టణంలోని శివాలయం పరిసర ప్రాంతంలో కోతుల పట్టింపు కార్యక్రమం కొనసాగుతుందని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**అమీన్ పూర్, జనవరి 17,( సిరిన్యూస్)** అమీన్ పూర్ పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 993 లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను, మరియు షెట్టికుంట ఎఫ్ టి ఎల్ స్థలంలో నిర్మిస్తున్న బేస్మెంట్ లను రెవెన్యూ అధికారులు శనివారం కూల్చివేశారు, తహసీల్దార్ వెంకటేశం ఆదేశాల మేరకు ఆర్ఐ సంగీత వారి రెవెన్యూ సిబ్బందితో కలిసి ఇట్టి అక్రమ నిర్మాణాలను తొలగించారు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉన్నామని, అక్రమాలకు పాల్పడే ఇంతటి వారైన ఉపేక్షించేది లేదని, క్షేత్రస్థాయిలో అణునిత్యం పరిశీలిస్తూ తమకు తెలిసిన సమాచారం మేరకు అక్రమాలను ఎప్పటికప్పుడు కట్టడి చేస్తున్నామని, తరచుగ అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తహసిల్దార్ వెంకటేశం హెచ్చరించారు.

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- మీడియా సమావేశంలో వివరించిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్



**రామచంద్రాపురం (సిరి న్యూస్) :** సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము అని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ తెలిపారు. ఈనెల 19 నుండి 23 వరకు కొల్లూర్ గాడియం ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించనున్న ఎస్ఐఎస్ఎఫ్ ఏర్పాట్లను శనివారం ఆయన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నికోలస్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రమేష్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ 2026 నిర్వహణకు ఏర్పాటు చేసిన 22 కమీటలతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆరేళ్లకు ఒకసారి రొటేషన్ పద్ధతిలో ఈ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ నిర్వహణకు ఈ యేడాది సంగారెడ్డి జిల్లాకు అవకాశం లభించడం అదృష్టమన్నారు. సైన్స్ ఫెయిర్ కు ఈసారి కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల నుండి 210 ఎగ్జిబిట్లు ప్రదర్శనలో ఉండబోతున్నాయని తెలిపారు. ఇందులో టీచర్స్ ఎగ్జిబిట్లతో కలిపి మొత్తం 450 మంది పాల్గొనబోతున్నట్లు వివరించారు. సైన్స్ ఫెయిర్ వీక్షణకు ప్రతిరోజు 3 నుంచి 4 వేల మంది హాజరుకానున్నారని దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం ఏ టాల్క్ విత్ సైంటిస్ట్ అనే ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిచనున్నట్లు తెలిపారు. ఎస్‌జీఆర్ఐ, సీసీఎంబీఐ, జన విజ్ఞాన వేదిక స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేసి అందరికీ అవగాహణ కల్పించే ప్రయత్నం కూడా చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ సైన్స్ ఫెయిర్‌ను విజయవంతంగా నిర్వహించి విద్యార్థులను జాతీయ స్థాయి ప్రదర్శనలకు పంపేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, నోడల్ ఆఫీసర్ లింబాజీ, మీడియా కన్వీనర్ ఎండీ జాకీర్ హుస్సేన్, ఎంఈఓలు నాగేశ్వర్, రాములు విద్యాసాగర్, విజయ్ కుమార్, వెంకట్ నర్సింహులు, అనురాధ, వివిధ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జనవరి 17(సిరి న్యూస్)** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు.శనివారం జగదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సురేందర్ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం దేవాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సురేందర్ మాట్లాడుతూ జన హృదయ నేత బి సి ముద్దు బిడ్డ ఎమ్మెల్సీ ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని జీవితంలో ఇంకా ఉన్నంత పదవులు పొందాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ కి కత్తెర గుర్తు కేటాయించిందని. తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ తరుపున స్థానిక మున్సిపాలిటీ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు రాజకొండ హరీష్, సహాయ సెక్రటరీ నరుసొల్లా శ్రీనివాస్, ప్రచార రాకార్యదర్శి శ్రీకాంత్, శ్రీనివాస్,కనకరాజు, పిట్టల లక్ష్మణ్, బరిగే భాస్కర్, బంధుగుల్ల సురేష్,రాయపోల్ అధ్యక్షులు కనకయ్య, బుడిగే నరేష్ వర కొల్ల.కొండస్వామి,రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏర్పడిన రెండేళ్లలోనే రూ.1.70 కోట్ల నిధులు

- కాంగ్రెస్ హయాంలోనే 19వ వార్డు అభివృద్ధి
- మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్



**సదాశివపేట. జనవరి 17. (సిరి న్యూస్):** సదాశివపేట పట్టణంలోని 19వ వార్డు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం గణనీయమైన నిధులు కేటాయించిందని వార్డ్ మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలంలోనే తన వార్డుకు టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద మొత్తం రూ.1.70 కోట్లను మంజూరు చేసినందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్లూరి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ఇంత పెద్ద మొత్తంలో నిధులు సాధ్యమయ్యాయంటే అది ప్రజాప్రతినిధులపై ఉన్న నమ్మకం, ప్రభుత్వ అభివృద్ధి దృక్పథానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున రాబోయే రోజుల్లో కూడా వార్డు ప్రజల అవసరాల కోసం మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. రూ.1.70 కోట్ల నిధులలో రూ.75 లక్షలను శాస్త్రి రోడ్ అభివృద్ధికి, రూ.20 లక్షలను సాయిరాం షాపింగ్ మాల్ రోడ్ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. అలాగే జాతీయ రహదారిలో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి రూ.20 లక్షలు, సుభాష్ రోడ్డులో సీసీ రోడ్‌తో పాటు లైటింగ్ ఏర్పాట్లకు మరో రూ.50 లక్షలు వినియోగిస్తున్నామని వివరించారు. మిగిలిన నిధులతో వార్డులో అవసరమైన మౌలిక వసతులను మెరుగు పరుస్తామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే ఈ స్థాయిలో అభివృద్ధి సాధ్యమైందని, సదాశివపేట పట్టణం సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుందని పట్లూరి నాగరాజు గౌడ్ స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలి పించి అభివృద్ధి ప్రయాణానికి మరింత బలం చేకూర్చాలని, వార్డు అభివృద్ధిని చేసిన వారికే, మరొక్కసారి పట్టం కట్టాలని కోరారు.

# ఐక్యంగా పనిచేస్తే మున్సిపాలిటీ పీఠం మనదే

- జిన్నారం మున్సిపాలిటీ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం
- పటాన్చెరు బి ఆర్ స్ పార్టీ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి
- ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పాల సాయి రామ్



**గుమ్మడిదల, జనవరి 17 ( సిరి న్యూస్ ):** కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికలలో విజయకేతనం ఎగురవేయాలని పటాన్ చెరువు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి తెలిపారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ ఆధ్వర్యంలో బి ఆర్ స్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంను జిన్నారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ స్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జిన్నారం మున్సిపాలిటీలో ఐక్యంగా పనిచేస్తే బి ఆర్ స్ పీఠం మనదే అని తెలిపారు. బి ఆర్ స్ పార్టీ ఆదేశాల మేరకు బి ఆర్ స్ పార్టీ అభ్యర్థులను కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల విజయంలో పాలుపంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి పాల సాయిరాం, జిన్నారం వెంకటేష్ గౌడ్, సీజీర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, అమీన్ పూర్ శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్, శివరాజ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, గ్రామకమిటి అధ్యక్షులు, అనుబంధం సంఘాల అధ్యక్షులు, బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా క్షేత్రంలో సర్వే నిర్వహించి బలమైన అభ్యర్థులను ఖరారు చేస్తాం

- ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్

**జహీరాబాద్ 17 జనవరి (సిరి న్యూస్)** రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న బీ ఆర్ ఎస్ అభ్యర్థులనుండి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించాం, వాటిని పరిశీలించి ప్రజా క్షేత్రంలో సర్వే నిర్వహించి బలమైన అభ్యర్థులను ఖరారు చేస్తాం, అభ్యర్థులు నేరుగా పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ గారికి దరఖాస్తు చేసుకోవాలి, ఈ రోజు జరిగిన ఎన్నికల కమిటీ సమావేశంలో పాల్గొన్న జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు, ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ మాట్లాడుతూ 37 వార్డ్ లలో విస్తృత ప్రచారం చేస్తామని గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని మరియు కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన ప్రజా వ్యతిరేక విధానాలను గడప గడపకూ తీసుకోవడానికి సీనియర్ నాయకులతో ప్రచార కమిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు పార్టీ శ్రేణులు పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు అనేక మంది తమకు అవకాశం ఇవ్వాలని mla క్యాంపు కార్యాలయం లో తమ వివరాలు ఇచ్చారు.









# గ్రామీణ క్రీడాకారులకు సీఎం కప్ సువర్ణావకాశం

- కౌడిపల్లిలో ఘనంగా సీఎం కప్ టార్చ్ ర్యాలీ
- అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి
- గ్రామాలలో సర్పంచులు సహకరించాలి,
- క్రీడాకారులకు ప్రోత్సాహం
- ఎంపీడీవో శ్రీనివాస్
- హాజరైన సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్

**కౌడిపల్లి జనవరి 17 ( సిరి న్యూస్ ):** గ్రామీణ క్రీడాకారులకు యువతకు సీఎం కప్ సువర్ణ అవకాశం లాంటిదని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యతను చాటాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సర్పంచులు, పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యంతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. సీఎం కప్ లక్ష్యాలు, క్రీడల ప్రాధాన్యతను చాటి చెప్పేలా ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడల్లో ప్రతిభ చూపే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల యువకులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని సీఎం కప్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామీణ యువత, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల పీడీలు, పీఈటీలు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేసి యువతను ప్రోత్సహించాలని ఆదేశించారు. అనంతరం కౌడిపల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, క్రీడా నైపుణ్యం ఉన్న యువకులు సీఎం కప్ ద్వారా తమ లక్ష్యాలను సాకారం చేసుకోవచ్చన్నారు. గ్రామ స్థాయి నుంచి పెద్ద సంఖ్యలో యువత సీఎం కప్‌లో పాల్గొని ఈ క్రీడా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంఈఓ బాలరాజ్, ఎంపీఓ రామారావు, ఆయా గ్రామాల పీడీలు విజయ్‌కుమార్, శేఖర్, పూర్ణచందర్, పీఈటీలు కృష్ణగౌడ్, అజీమ్, పునీల్, ఆయా గ్రామాల సర్పంచులు రాజు నాయక్, ధన్‌సింగ్, కుర్మా శేఖులు, పరం లాల్, ఉప సర్పంచులు, యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా ,జె ఆంజనేయులు, ,కుర్మా లక్ష్మణ్, జగన్,పోలీసు సిబ్బంది, విద్యార్థిని-విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భక్తి మార్గంతోనే మోక్షమార్గం

- హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం
- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భగవత్ కార్యం లో భాగస్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ





**కౌడిపల్లి జనవరి 17 ( సిరి న్యూస్ ):** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి , మాధవి, పట్లోరి మాధవి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామానికి చెందిన చాకలి సాయిబాబా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కాప్పు క్రీడాజ్యోతి ర్యాలీ

**చిలిపిచేడ్ జనవరి 17 సిరి న్యూస్:** చిలిపిచేడ్ మండల కేంద్రంలోని నేడు శనివారం సీఎం కప్పు క్రీడాజ్యోతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్,ఆర్ఐ సునీల్ చౌహన్, పంచాయితీ కార్యదర్శి కృష్ణ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాలకు సంబంధించిన సర్పంచ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తుందని యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## అందోల్ జోగిపేట మున్సిపల్‌లో

# అయోమయంలో కాంగ్రెస్ లీడర్స్

- తలనొప్పిగా మారిన మున్సిపల్ ఎలక్షన్లు
- బాధ వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ లీడర్లు



**అందోల్ జనవరి17 (సిరిన్యూస్):** అందోల్ జోగిపేట మున్సిపల్ ఎలక్షన్ కాంగ్రెస్ నాయకులకు తలానొప్పిగా మారింది. కష్టపడ్డ కార్యకర్తలు ప్రజాసేవకై ముందుకు వచ్చినవారే ఈరోజు రిజర్వేషన్ల వల్ల తమకు అనుకూలంగా రాకపోవడంతో ముఖం చాటేస్తున్నారు. ఇదేమి కాంగ్రెస్ ప్రభుత్వం రా నాయనా అని ఒకరికొకరు తిట్టుకుంటున్నారు. పది సంవత్సరాల కాంగ్రెస్ లో కష్టపడ్డ కార్యకర్తకు ఏమి తోచకుండా ఎప్పటికైనా మనకు అవకాశం వస్తుందని ధీమాతో కాంగ్రెస్ పార్టీలో కష్టపడి కాంగ్రెస్ నీ గెలిపిస్తే ఈరోజు మాకే అవమానం అయిందని కొందరు కాంగ్రెస్ నాయకులు అయోమయంలో వాళ్ల బాధలు వాళ్ళే చెప్పుకోలేకపోతున్నారు.

# పేటలో పద్మశాలి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్ద శంకరంపేట జనవరి 15 (సిరి న్యూస్)** పెద్ద శంకరంపేట లోని శ్రీ భక్త మార్కండేయ మందిరంలో శనివారం జిల్లా అధ్యక్షులు జయరాం చేతుల మీదుగా పద్మశాలి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జరి కనకరాజు పద్మశాలి పెద్దలు వడిచర్ల మల్లేశం కుల బాంధవులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జయరాం మాట్లాడుతూ.. పద్మశాలి ఐక్యత గురించి అందరూ కలిసి రావాలని కలిసి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కోలాటలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మనోహరాబాద్, జనవరి 17. సిరి న్యూస్:** మండలంలోని కోలాట గ్రామంలో శనివారం ఆక్సి విజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ నీలం సాయికుమార్ గౌడ్ ప్రారంభించి గ్రామస్తులకు దగ్గరుండి డాక్టర్లచే కంటి పరీక్షలు చేయించారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తమ గ్రామంలో పేరుపొందిన ఆసుపత్రుల డాక్టర్లు ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి మహేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన జాతర మహోత్సవం

- రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి
- ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో

**తూప్రాన్ జనవరి17 సిరి న్యూస్:** తూప్రాన్ మండలం జేజపట్నం ఇస్లాంపూర్ గ్రామంలో శనివారం రోజు ముగిసిన జాతర మహోత్సవం కొలిసి మొక్కితే కోరికలు తీర్చే శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు జాతర మహోత్సవంలో భాగంగా శనివారం రోజు చివరి రోజున దేవస్థాన ప్రధాన పూజారి సలాక ఆత్రేయ శర్మ జాతర విశిష్టత గురించి తెలిపారు మకర సంక్రాంతి పండగ రామప్ప గుట్ట జాతరగా భక్తుల నుండి పురాతన సాంప్రదాయాలతో కట్టుబాట్లతో ప్రతి సంవత్సరం పూజలు అందుకుంటున్న సతీ సమేత స్వామివారిలు స్వయంభుగా వెలసిన పురాతన శివాలయం శ్రీశ్రీశ్రీ భవాని రామ లింగేశ్వర స్వామి సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో పండగ రోజు ఉదయం నుంచి గణపతి పూజ పూర్ణ



పుణ్యక్కవచనము అఖండ దీపారాధన మహా అన్య శనివారం రోజు ఉదయ దేవతామూర్తులకు విశిష్ట పూజా నవగ్రహ పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులు భక్తి శ్రద్ధలతో ఓం నమశ్శివాయ పార్వతీ పతే హర హర మహదేవ శంభో శంకర అంటూ సీతారామచంద్ర మహారాజ్ కీ జై దేవత మూర్తుల నామ కీర్తనలతో ముక్కులు చెల్లించుకున్నారు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని స్వామివారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు రథోత్సవం జాతర మహోత్సవంలో స్వామివారిని దర్శించుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి వివిధ పార్టీల నాయకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం భగవంతుని ఆశీస్సులు ఆశీర్వాదం అని దేవస్థాన ప్రధాన పూజారి ఆత్రేయ శర్మ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి పాలకవర్గం గ్రామస్తులు తెలిపారు.

## తూప్రాన్ నూతన ఎస్ఐ గా వడ్ల గంగరాజు



**తూప్రాన్ జనవరి 17 సిరి న్యూస్ :** తూప్రాన్ ఎస్ఐ గా వడ్ల గంగరాజు ను నియమిస్తూ శనివారం రోజు మెదక్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు తూప్రాన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శివానందం బదిలీపై మెదక్ స్పెషల్ బ్రాంచ్ కు వెళ్లడంతో తూప్రాన్ ఎస్ఐ 2 గా ఉన్న జ్యోతి విధులు నిర్వహించారు శనివారం రోజు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ విడుదల కావడంతో ఎన్నికల దృశ్య సిద్దిపేట జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి గంగరాజును తూప్రాన్ ఎస్ఐ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు గతంలో ఎస్ఐ గా దుబ్బాక నర్సాపూర్ వెల్దుర్తి లో విధులు నిర్వహించిన ఎస్ఐ గంగరాజు.

### నేటి నుండి కొండాపూర్ పారిశ్రామిక వాడలో

## విద్యుత్ సరఫరా లో కోతలు



ఏఈ రాజ్ కుమార్

**మనోహరాబాద్, జనవరి 17. సిరి న్యూస్ :** నేటి నుండి నాలుగు రోజుల పాటు మండలంలోని కొండాపూర్ పారిశ్రామిక వాడలో విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాజకుమార్ తెలిపారు. కొండాపూర్ పారిశ్రామిక వాడలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ కి సరఫరా చేసే లైన్స్ నిమిత్తం మరియు 33 కే వీ టవర్ల పైన లైన్ లాగుట నిమిత్తం నేటి నుండి 4 రోజుల పాటు రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 7 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. 11 కె.వి ములుగు ఫీడర్, 11 కె.వి సేఫ్ కూల్ ఫీడర్, 11 కె.వి పుష్పకి ఫీడర్ మరియు 11 కె.వి శ్రేయన్స్ ఫీడర్ పరిధిలో అలాగే 11 కె.వి, విఎస్టి ఫీడర్ 18, 19 వ తేదీలలో విద్యుత్తు సరఫరా నిలుపు చేయడం జరుగుతోందని ఏ ఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలనీ ఆయన కోరారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

- రోడ్డు నిబంధనలను పాటించాలి
- ప్రమాదాలను నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత సిఐ జానారెడ్డి





**నర్సాపూర్ జనవరి 17 (సిరి న్యూస్):** రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం నర్సాపూర్ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఏటా రోడ్డు భద్రతా మాస ఉత్సవాలలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన, జాగ్రత్తలు, వాహనదారులు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని మంచిగా ఉన్న వాహనాలలో డ్రైవింగ్ చేయాలన్నారు.మద్యం సేవించడం, సెల్ఫోన్ చూడడం, నిద్ర, విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు బంధువులకు తెలిపారు వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థుల కు బహుమానం ప్రధానం చేశారు కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు విఠల్ మండల విద్యాధికారి తారా సింగ్ పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్ ఉపాధ్యాయులు వీరేశం శ్రీకాంత్ సుచరిత పుష్పలత సునీత హేమలత కానిస్టేబుల్ గణేష్, గోపాల్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి

- వెల్దుర్తి ఎస్సై రాజు



**వెల్దుర్తి, జనవరి 17, (సిరి న్యూస్ ):** అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం వెల్దుర్తి మండల పోలీసుల ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని ఎస్సై రాజు తెలిపారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని కోరారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని దిక్కులేని వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగారెడ్డి, వార్డు మెంబర్లు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమన్వయం తో సైన్స్ ఫెయిర్ ను విజయ వంతం చేయండి

- కమిటీ సభ్యుల కు పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ సూచన
- గాడియం స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు పరిశీలించిన డైరెక్టర్, ఇతర అధికారులు
- వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు





**పటాన్ చెరు, జనవరి 17, (సిరి న్యూస్):** ఈ నెల 18 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు జరిగే దక్షిణ భారత రాష్ట్రాల విజ్ఞాన మేళాకు (సైన్స్ ఫెయిర్) అందరూ సమన్వయం చేసుకుని విజయ వంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ అన్నారు. శనివారం నాడు పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాడియం స్కూల్ లో ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు జరిగే దక్షిణ భారత దేశ రాష్ట్రాల విజ్ఞాన మేళ సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం వివిధ రకాల కమిటి సభ్యుల తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం లో మాట్లాడారు. అందరూ సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమం విజయ వంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. మన రాష్ట్రం తో పాటు ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి విద్యార్థులు, వారి వెంట వచ్చే గైడ్ టీచర్ లకు ప్రత్యేక వసతి, భోజనం, సౌకర్యాలు పూర్తి సంతృప్తి కరంగా చేయాలని అన్నారు. రాష్ట్ర విద్యా పరిశోధన మండలి, బెంగుళూరు లోని విశ్వేశ్వరయ్య సంస్థ లు కలిసి సంయుక్త నిర్వహణ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్ పీ ఈ ఆర్ టీ డైరెక్టర్ గాజర్ల రమేష్, సంగారెడ్డి జిల్లా విద్యా శాఖ మంత్రి వెంకటేశ్వర్లు, ఎం ఈ ఓ లు రాములు, నాగేశ్వర్ నాయక్, జిల్లా సైన్స్ అధికారి సిధారెడ్డి, కమిటి సభ్యులు విఠల్ రెడ్డి, జ్యోతీ, దేవదాస్, ఈశ్వర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఫోరమ్ తీర్మానాన్ని ఎంపీడీఓకి అందజేత

- సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షులు చార్ల మణిదీప్



**హత్నూర, జనవరి 17,(సిరి న్యూస్):** హత్నూర మండలంలో గ్రామ పాలనకు కొత్త దిశ చూపేలా, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షునిగా లింగాపూర్ సర్పంచ్ చార్ల మణిదీప్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న నేపథ్యంలో, ఫోరమ్ కోరం సభ్యులు ఆమోదించిన తీర్మాన పత్రం ను శనివారం హత్నూర మండల ఎంపీడీఓ గారికి అధికారికంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చార్ల మణిదీప్ మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి విషయంలో సర్పంచ్‌ల గొంతు బలంగా వినిపించేలా, ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పని చేస్తామని స్పష్టం చేశారు. మండలంలోని ప్రతి గ్రామానికి సమాన న్యాయం, నిధుల సముచిత వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎంపీడీఓ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజాప్రతినిధులు-అధికారుల మధ్య సమన్వయం బలపడితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, చార్ల మణిదీప్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్‌ల హక్కులు, గ్రామాల అవసరాలు, ప్రజల ఆకాంక్షలు పునాదిగా హత్నూర మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు సర్పంచ్‌ల ఫోరమ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచ్‌లు, ఫోరమ్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలలో జిల్లా విద్యా శాఖ నోడల్ బృందం తనిఖీలు





**పటాన్ చెరు, జనవరి 17, (సిరి న్యూస్):** జిల్లాస్థాయి తనిఖీ బృందం నోడల్ అధికారి రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీమ్ సభ్యులు శ్రీమతి పి. జ్యోతి (డీ ఆర్ పీ) సభ్యురాలు లక్ష్మి, రామ చంద్ర పురం మండల పరిధి లోని రఘునాథ పురం, ప్రాథమిక పాఠశాలను శనివారం నాడు ఆకస్మిక తనిఖీ చేసింది. ఇందులో భాగంగా ప్రశ్నా పత్రాలు ఎఫ్.ఎల్.ఎన్., సి.సి.ఈ., పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్నం భోజన రికార్డులు, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, టిఎల్ఎంల కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మూడవ తరగతి ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష నిర్వహణ నిర్వహించాల్సిన రికార్డుల గురించి వివరించారు. పాఠశాల పరిసరాల ఆవరణ, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయని సంతృప్తి చెందారు. ఇందులో ఆయా పాఠశాలలో ప్రధానో పాధ్యాయురా లు శ్రీమతి జయశ్రీ, ఉపాధ్యాయురాలు రజిత, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు కూడా ఇదే పాఠశాలను తనిఖీ చేసి వెళ్లారు. పాఠశాల నిర్వహణ తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## కానుకుంట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా పోచయ్య



**గుమ్మడిదల జనవరి 17 ( సిరి న్యూస్):** గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతరాజు పోచయ్య, ఉపాధ్యక్షులు బక్క ఎల్లం, ప్రధాన కార్యదర్శి స్వామి, హ కార్యదర్శి శేఖర్, కోశాధికారి ఎల్ నర్సింగరావు తోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షులు పోచయ్య తెలిపారు. యువజన సంఘం ఆధ్వర్యంలో యువతను చైతన్య పరుస్తూ పలువురికి ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటామని ఆయన తెలిపారు.

# వాట్సాప్ గ్రూపుల లింకుపై అప్రమత్తత అవసరం

- లింకు ఓపెన్ చేశారు డబ్బులు గోవిందా

**గుమ్మడిదల, జనవరి 17 (సిరి న్యూస్ ):** 5,000 వచ్చాయంటూ వస్తున్న ఫేక్ లింకులపై ప్రజలు అప్రమత్తతగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో పోలీస్ శాఖ అధికారులు, వాట్సాప్ గ్రూప్ లలో లింకులను ఓపెన్ చేయడం వల్ల మీ బయోడేటా తో పాటు అకౌంట్లో ఉన్న డబ్బులు అన్ని ఖాళీ అవుతాయి అంటూ పలుమార్లు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ అది ఆలోచించకుండా ఓపెన్ చేసి డబ్బులు పోయిన తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ఎంతోమంది వస్తుంటారు. వాట్సాప్ గ్రూప్ లో వచ్చే లింకులపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం వాట్సాప్ గ్రూప్ లలో చెక్కర్లు కొడుతుంది.

**“మొదట ఇది నకిలీ అనుకున్నాను కానీ నిజంగా నాకు ₹5,000 వచ్చాయి, మీరు కూడా ట్రై చేయండి”**

అంటూ కొన్ని లింకులు వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వైరల్ అవుతున్నాయి. ఇది పూర్తిగా అనుమానాస్పదమైన స్కామ్ (మోసం) లింక్ అయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంది. ఈ లింక్ ఎందుకు ప్రమాదకరం? లింక్ చివరలో ఎక్స్,వై జెడ్ డొమైన్ ఉంది. నమ్మదగిన బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు ఇలాంటి లింకులు ఉపయోగించవు. లింక్ ఓపెన్ చేయగానే వివరాలు అడిగే అవకాశం ఉంది. మొబైల్ నెంబర్, ఓటిపి, యూపీఐ, బ్యాంక్ డీటెయిల్స్ తీసుకుని ఖాతా ఖాళీ చేసే ప్రమాదం ఉంది.

### ఇలాంటి లింక్‌లతో వచ్చే ప్రమాదాలు

- బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు పోవడం కాయం.
- మీరు వాడుతున్న మొబైల్ హ్యాక్ అవుతుంది.
- మీ వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాలు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.
- ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు
- డబ్బులు వచ్చాయంటూ వచ్చే లింకులను క్లిక్ చేయవద్దు.
- తెలియని లింకులకు ఓటిపి యూపీఐ పిన్ ఇవ్వకండి.
- అలాంటి మెసేజ్‌లను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు.
- సందేహం ఉంటే బ్యాంక్ లేదా సైబర్ క్రైమ్‌కు సమాచారం ఇవ్వండి.
- ఇప్పటికే క్లిక్ చేసి ఉంటే?
- వెంటనే బ్యాంక్ పాస్‌వర్డ్, యూపీఐ పిన్ మార్చండి.
- బ్యాంక్ కస్టమర్ కేర్‌కు సమాచారం ఇవ్వండి.
- సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్(1930) కు కాల్ చేసి చెప్పండి.
- కష్టపడనిది డబ్బులు ఊరికే రావు
- డబ్బు సులభంగా వచ్చేస్తుందని చెప్పే ఆఫర్లను

నమ్మవద్దు. జాగ్రత్తే భద్రత. అవగాహనే రక్షణ.